



మైసూర్ బాంక్ ముందర బస్ ఆగగానే అప్పటి దాకా కాచుకునిఉన్న జనం తలు పులచుట్టూ గుమిగూడారు. "ఉండండి, దిగే వారున్నారు" అని కండక్టర్ కన్నడంలో వేస్తున్న కేకలు ఎవరూ వినిపించుకోవటంలేదు.

ఎలాగోకష్టపడి బస్‌దిగాడు రాజు. వెలిసి పోయిన పుగాకురంగు పేంటు, కొద్దిగామాసిన తెల్లని చొక్కా వేసుకొని ఉన్నాడతను. సన్నగా రివటలావుండి, ఇరవయి సంవత్సరాల వయసుకిమించి ఎత్తుఎదిగినట్లు కనిపిస్తాడు చామనఛాయలో, నొక్కుకుపోయినట్లుండే కణతలతో, పెదవులమీద అతికించినట్లున్న చిన్న మీసాలు, అటుఇటు ఎదురుదెబ్బలుతిని గట్టిపడ్డట్టుగా నుదుటిమీద పడినగీతలు—వీట న్నిటిమధ్యా చిన్నగా లోతుగాఉన్న కళ్ళలో చూపులుమాత్రం పదునుగా ఉంటాయి.

ముఖంమీదపడుతున్న జుట్టుని సర్దుకుంటూ బస్టాపులో మరో బస్‌కోసం వేచిచూస్తున్న ఒకాయన్ని టైంఅడిగాడు. ఆరుగంటలయిం దన్నాడతను. అంతే రాజు అడుగులకి పరుగు వేగం వచ్చేసింది.

రోజూ ఆరు కొట్టకముందే అతను చిక్క పేట, శ్రీలక్ష్మి టెక్స్టైల్స్ ఎంపోరియంలో ఉంటాడు. ఇవాళ మరో పదినిముషాలకిగానీ షాపు చేరుకోలేదు. ఎప్పుడోతప్ప సరైన టైంకి ముందే రోజూవచ్చే తనలాటివాడయినా ఆలస్యం అయినరోజుమాత్రం సేట్‌తో తిట్లు తినాల్సిందే అని తెలుసు రాజుకి. అందుకే లోలోపల భయమూ, నడకలో ఈ వేగమూ.

రోజూ సాయంత్రం ట్యూషన్ చెపుతాడు శైలి అనే ఒక హైస్కూలు విద్యార్థినికి. ఇవాళ సాయంత్రం రాజు బయల్దేరేముందు సరిగ్గా ఆవిడ కాఫీ ఇవ్వబట్టి కొంచంఆలస్యం అయింది. బస్ తప్పింది. దానిఫలితమే ఇప్పుడీ అవస్థ.

సినిమాలకి వెళు న్నవారు, వెళ్ళి టిక్కట్లు దొరకక వెనుదిరిగి వస్తున్నవారు—జనం గుంపులుగా ప్రవాహంలా వెనుకా, ఎదురుగా వొస్తున్నారు. ఆ జనమూ, ఆ రోడ్డు అలవాటే కాబట్టి, సులభంగానే దారిచేసుకుని గబగబా అడుగులు వేస్తున్నాడు అతను. ఇరవయికి పైగా సినిమా థియేటర్లున్న, ఆ బిజీసెంటర్లోంచి, రెండేళ్లగా ప్రతిరోజూ నడుస్తున్నాడు రాజు. కానీ ఎందులో ఏ సినిమా ఉన్నదీ గమనించి చూసే తీరుబాటు అతనికెప్పుడూ ఉండదు ఏరెండు మూడు నెలలకో ఒకసారి లలిత వెంట రాగల ఛాన్సు దొరికి, తనదగ్గర సమయానికి డబ్బుంటే సినిమా చూడటం అప్పుడయినా ఏ సినిమాకి వెళ్ళేదీ నిరయించటం లలిత పనే.

'సాగర్' చిత్రమందిర దగ్గర ఎడమ వయిపు తిరిగి ముందుకుసాగాడు, అభినయ్' షాపింగ్ కాంప్లెక్స్‌లో ఈమధ్య కొత్తగా వెలిసిన అరడజను బట్టలషాపులనిండా జనం గుంపులుగా ఉన్నారు. 'అబ్బ ఈ ఊర్లో ఎన్ని కొత్త బట్టలషాపులొచ్చినా, సాయంత్రం అయేసరికి వ్యాపారానికి లోటుండదు ఆమాట కొస్తే, బట్టల షాపులేమిటి ఈ సెంటర్లో ఏషాపయినా అంతే' అనుకున్నాడు రాజు.

అతను షాపులోఅడుగుపెట్టేసరికి ఎదురుగా పెద్ద గడియారం ఆరుగంటలు అయి పది నిముషాలు చూపిస్తోంటే, సెకండ్లముల్లు గబగబా పరుగులుపెడుతోంది. అదృష్టవశాత్తూ కాష్ కౌంటర్లో సేట్ లేడు. ఎవరో కొత్త డబ్బున్న కస్టమర్స్‌వచ్చారేమో, లోపలగదిలో వాళ్ళకి స్వయంగా మర్యాదలు చేయటంలో మునిగి ఉన్నాడు. 'గండం గడిచింది' అను కుని తను మామూలుగా పనిచేసే, టెరీన్, పోలీస్టర్ చీరెల కౌంటర్‌లోకి వచ్చి నిలు చున్నాడు. పక్కనే గార్డన్ వాయిలు, నేత చీరలు చూపించే క్రిష్ణప్ప, "నయం, సేట్ చూడకుండా తప్పించుకున్నావు. ఆరు అయి నప్పటినించీ కారాలు, మిరియాలు నూరు తున్నాడు. తరువాత మళ్ళీ అడిగినా ఏంజవాబు చెప్పద్దు, గమ్మున ఉండిపో'' అని గుసగుసగా సలహా ఇచ్చాడు చేస్తున్నపని ఆపకుండానే.

ఆ షాపులో పనిచేసే అందరూ సేల్స్‌మెన్‌కి సీనియర్ క్రిష్ణప్ప. అతనికి ఏభయేళ్ళకిపైనే ఉంటాయి. ఆషాపు యజమాని తండ్రిఉన్న రోజులనించే అతను అక్కడ పనిచేస్తున్నాడు. అందరికన్నా పెద్దవాడయినా మిగతావారిమీద తన పెద్దరికం ఏమీ చూపించడు. అందుకని మిగతా సేల్స్‌మెన్ అందరికీ అతనికీ అభి మానమూ, గౌరవమూను. అందరూ 'దొడ్డప్ప' అని పిలుస్తారు అతన్ని పగలు కాలేజీకివెళ్ళి చదువుకుని మళ్ళీ సాయంత్రం అంతా ఇక్కడ పనిచేసే రాజు అంటే సానుభూతి క్రిష్ణప్పకి.

అంత ఖరీదైన చీర కొనగల శక్తిలేదు పరవేశం గారికి తండ్రినెలాగో

తలకిందులు చేసయినా తనకోరిక తీర్చుకునే అమ్మాయికాదు లలిత

దానికితోడు వాళ్ళక్క దుర్గ గర్భవతి కాబోలు చీరపెట్టి పంపుతారు

అందుకేవచ్చి చీరకొని వెళ్ళారు ఇంతలో ఈ చీర లలితకేం కొంటారు



రాజు రోజు మూడు గంటలు ఇక్కడ పని చేస్తాడు. అందుకు నెలకి నూట ఏభయి జీతం ఇస్తారు.

ఆవేళ రాజు అదృష్టం బాగుంది. వచ్చిన గంటలోపునే అయిదు చీరలు అమ్మాడు. సంతృప్తిగా ఉంది అతనికి. కౌంటరు మీదున్న చీరలగుట్టలోంచి ఒక్కొక్కటి తీసి మడతలు పెడుతున్నాడు.

లలిత గుర్తొచ్చింది. ం 'ఏచేస్తూ ఉంటుందిప్పుడు?' అనుకున్నాడు. వాళ్ళమ్మ పెట్టిన అన్నం తిని శుభ్రంగా చదువుకుంటూ ఉంటుంది. మధ్యలో తను గుర్తొసే ఆలోచనలో పడుతుంది. పుస్తకం అడ్డు తీయకుండానే మెల్లిగా నవ్వుకుంటుంది. కాబోలు ఎవరూ చూడకుండా లలిత నవ్వు అంటే రాజుకిష్టం. నవ్వినప్పుడల్లా సొట్టలు పడే బుగ్గల నునుపు ఎంతసేపయినా చూస్తూ ఉండి పోవాలనిపిస్తుంది అతనికి.

పక్కనే పరిచయమయిన స్వరం చెవిని పడింది. పరధ్యాన్నంలోంచి బయటపడి, ఇటు తిరిగి చూసాడు రాజు. మనసులోవున్న దేవత ఎదురుగా ప్రత్యక్షం అయినట్లుంది రాజుకి. లలిత, వాళ్ళక్కయ్య పక్కన వాయిలు చీరలు చూస్తూన్నారు. మధ్య మధ్యన అక్కకి తెలీకుండా తనవైపు దొంగచూపులు విసురుతోంది లలిత.

ఎవరూ చూడకుండా చిన్నగా కన్ను గీటాడు రాజు. 'ఉండు, నీ పని ఇప్పుడుకాదు అన్నట్లు ఉరిమిచూసింది. అల్లరిగా నవ్వుతూ పనిచేసుకుంటున్నాడు ఇంతలో నలుగురు, పబ్లిసిటీ మోడల్స్‌లా అలంకరించుకున్న అమ్మాయిలు తన కౌంటర్ చుట్టూ చేరటంతో బిజీ అయిపోయాడు రాజు. వాళ్లెన్ని చీరలు తీయించిపడేస్తారో. ఎన్నికలబెటి వదిలేస్తారో తెలుసు. ముందుగా ఫాను స్పీడు పెంచి, వాళ్ళం దర్నీ కూర్చోబెట్టాడు కొత్త డిజైన్లలో కొన్ని చీరలొక్కొక్కటి తీసి చూపించసాగాడు. మధ్యమధ్యలో లలిత ఏంచేస్తున్నదా అని చూస్తూ.

లలిత వాళ్ళక్కయ్య చీర సెలక్షన్ అయింది. మాచింగ్ బ్లవుజ్‌కోసం వెతుకుతున్నాడు క్రిష్టప్ప. లలిత దృష్టి ఇటు వైపు వున్న చీరలమీద పడటం తెలుస్తోంది రాజుకి. వాటిలోంచి. ఒకటి తన వైపు దగ్గరికి లాక్కుని పరీక్షగా చూస్తోంది. ఆ చూపులు, చీరమీదుగా అపురూపంగా కదులుతున్న ఆమె చేతులు అన్నీ గమనిస్తున్నాడు రాజు

ఆ చూపులకీ. ముఖంలో కనిపిస్తున్న

భావానికీ అర్థం ఏమిటో రాజుకి బాగా తెలుసు. ఆ చీర ఆ అమ్మాయికి చాలా నచ్చిందన్న మాట.

అదే విషయాన్ని క్రిష్ణప్ప కూడా గమనించాడు "ఏ మ్మా చూ స్తా వా చీ ర" అంటూ, మరో నాలుగు అవే రకం చీరలు లాగి, లలిత ముందు వేసి విప్పబోయాడు.

"వద్దొద్దు...." అంటూనే, తను అంత వరకూ చూస్తున్న చీర చూపి, "ఇదెంతవుతుంది ?" అనడిగింది.

"ఎక్కువేంలేదు. నూట ఏభయి రూపాయలు.... మరో అంగడి లో అయితే, నూట డెబ్బైకి తగ్గదు. ఇంకా కొన్ని డిజైన్లు చూడండి కావలిస్తే"

అతను చెప్పిన ఖరీదు వి న గా నే లలిత ముఖం వాడిపోయింది.

రాజు తన పని చేస్తూనే ఇటువయిపు జరుగుతున్నదంతా, గమనిస్తున్నాడు అతనిచేత ఒక ముప్పయిదాకా చీరలు పడేయించి, చూసి, పెదవి విరిచేసి వెళ్ళిపోయారు, వన్నెల విసనకర్రలాంటి నలుగురు అమ్మాయిలు,

అప్పటికి లలిత, దుర్గ ఇటువయిపే వస్తున్నారు.

దుర్గ వంక చూసి, "నమస్కారమండీ" అన్నాడు రాజు.

"అరే నువ్ రాజువి కదూ ?.... ఎంత పెద్దవాడయిపోయావు.... ఇక్కడ పనిచేస్తున్నావా ? మరి చదువు...."

"సాయంత్రం మాత్రమే నండి"

"బావుంది.... మంచిపనే.... అన్నట్లు ఇంటి వయిపు అసలు రావటమేలేదేం ?"

"ఏదీ టయిం దొరకటం లేదు.... ఈఆదివారం వస్తాను. అమ్మగారికి చెప్పండి."

"సరే.... మేం వెళ్ళొస్తాం"

వాళ్ళిద్దరూ రోడ్డుమలుపు తిరిగేదాకా వెనక్కి తిరిగిచూస్తూ వెళుతున్న లలితవయిపు చూస్తూ ఉండిపోయాడు రాజు.

తను పదేళ్ళక్రితం పల్లెనుంచే పారిపోయి వచ్చినప్పుడు కొన్నాళ్ళపాటు అన్నం పెట్టి ఆదరించారు పరమేశంగారు. ఆ విధంగా ఆ కుటుంబంతో అయిన పరిచయం, ఇప్పుడు వారికి దూరంగా ఉన్నా. అతను మరవలేదు అప్పుడప్పుడు వారి ఇంటికివెళ్ళి వస్తుంటాడు. ఒక రకంగా అందుక్కారణం లలిత !

లలితకీ, రాజుకీ మధ్య పెరుగుతున్న స్నేహం ఆఇంట్లో అందరికీ కొంతవరకూ తెలుసు. కానీ రాజు మంచితనంమీద ఉన్న నమ్మకంవల్ల పెద్దవాళ్ళెవరూ వీరికి అడ్డుపెట్టలేదు.

తనకి వారు సహాయపడిన రోజుల్లో పరమేశంగారు పెద్దఉద్యోగం చేస్తూఉండేవారు. మూడేళ్ళకితం రిటైరయ్యారు. ఇద్దరి కూతుళ్ళకి పెళ్ళిళ్ళు అయినాయి. మూడవది లలిత. తరవాత ఇంకొక అబ్బాయి ఉన్నాడు. ఇపుడు ఆయనకున్న సంపాదనతో సంసారాన్నిలాగటము కష్టంగానేఉంది పరమేశానికి.

వారికి తనేదయినా సహాయంచేయాలని వుంటుంది రాజుకి. కానీ తనపరిస్థితి మెరుగుపడిందేమీలేదు. తన సంపాదనకీ, స్కాలర్‌షిప్‌కీ ఖర్చులకీ సరిగ్గా సరిపోతుంది. ఊళ్ళో, వాళ్ళ నాయనకి కొంతపొలం వుందిగానీ, ఆయన కొడుకుకోసం డబ్బేమీ పంపించడు

కానీ, ఎప్పుడయినావచ్చి రాజునే పీడిస్తుంటాడు డబ్బుకోసం.

ఎప్పటికయినా తను మంచిఉద్యోగంసంపాదించుకుని, లలితను పెళ్ళిచేసుకుని వారికుటుంబాన్ని ఆదుకోవాలని రాజు మనసులో ఎన్నాళ్లగానో ఉన్న కోరిక.

లలితకి అంతగా నచ్చినచీర ఏదాఅనికుతూహలంగా అందుకుని చూశాడు రాజు. నేవీబ్లూ రంగులో, వెదజల్లినట్లుగా తెల్లని నక్షత్రాలు ఉన్నాయి చీర అంతటా. బార్డర్‌లో చిన్న నెమళ్ళు పైనున్న నక్షత్రాలవైపు మెడలెత్తి చూస్తున్నట్లున్నాయి లలిత ఈచీర కట్టుకుంటే ఎలాఉంటుందాఅని ఊహించుకున్నాడు. అంతే ! ఎదురుగా కొత్తచీరలో, చిరునవ్వులు చిందిస్తూ నిలుచున్న లలిత బొమ్మని అలాగే చూస్తున్నవాడిలా ఉండిపోయాడు.

క్రిష్ణప్ప భుజంతట్టి చెపితేతప్ప, తన ఎదురుగా కస్టమర్స్‌ఉన్నారని తెలియలేదు రాజుకి. కల చెదిరిపోయింది. కానీ ఆవేశంతా ఆ చీర గురించీ, లలిత గురించే ఆలోచిస్తున్నాడు.

అంత ఖరీదైన చీర కొనగల శక్తి లేదు పరమేశంగారికి. తండ్రినెలాగో తలకిందులు చేసయినా తనకోరిక తీర్చుకునే అమ్మాయికాదు లలిత. దానికితోడు వాళ్ళక్క దుర్గ గర్భవతి కాబోలు. చీరపెట్టి పంపుతారు. అందుకేవచ్చి చీరకొని వెళ్ళారు. మళ్ళీ ఇంతలో ఈ చీర లలితకేం కొంటారు, ఈ అమ్మాయి అడిగినా.

ఇంక లలిత కోరిక తీరేదెలా ? పోనీ తను కొని పెడితే.... అయినా తన చాతేమవుతుంది. అంత డబ్బు తనకెక్కడిది.... పోనీ అప్పుగా ఇవ్వమని సేట్‌ని అడిగితే.... ఉహుం ఇలాంటి విషయాల్లో అతను చాలాగట్టిగా వుంటాడు. కనీసం నలభయ్యో, ఏభయ్యో అయినా



### చెడబుట్టావు


'యూస్‌లెస్ ఫెలో! నాకడుపున చెడబుట్టావుకదరా. కోపంగా అన్నాడు గోపాలరావు కొడుకు కోదండాన్ని

"నిజమే డాడీ! అందుకు నేను ఎంతోసిగ్గుపడుతున్నాను" సీరియస్‌గా అన్నాడు కోదండం.

-పై ఆంజనేయులు (చేర్యాల)

### పర్మిషన్

—రమ





ఈ రోజుల్లో....

"ఏం శ్రీధర్! ఈ రోజుల్లో నలుగుర్ని చంపితే డాక్టర్ రెండు వంతెనలు కూల్చేలా ప్లాన్ చేస్తే ఇంజనీరును" ఎగతాళిగాఅన్నాడు పోలీసాఫీసర్ పరమేశం.

"దాందేముంది, నాలుగు మానభంగాలు చేసే పోలీసు" అన్నాడు డాక్టర్ శ్రీధర్

—వై. ఆంజనేయులు, (చేరాశీల)

ముందుగా ఇస్తేతప్ప చీర తీసుకోనివ్వడు. అసలు ఎవరికీ అప్పుఇచ్చేపద్ధతి తమ షాపులో లేదు షాపులో పనిచేసేవారయినా ఖరీదులో సగమో, కనీసం మూడోభాగం అయినా ముందుగా చెల్లుపెడితేనే బట్టలుఇస్తారు మిగతా నెలనెలా జీతంలో కోసేస్తారు

తొమ్మిది గంటలకి షాపు మూసేశారు. గదికి బయలుదేరాడు రాజాజీనగర్‌లో బస్ దిగి ముందుగా తను రోజూ భోజనంచేసే మెస్‌కివెళ్ళాడు భోజనం అయినతర్వాత సాంబారు అన్నం పేకెట్ అందించాడు అయ్యరు. "మీ స్నేహితుడికివ్వు బాబూ! ఇవాళ ఇంతదాకా పత్తాలేడు. మంచుకొట్టి ఏ అర్ధరాత్రోవస్తే, నేను ఎక్కడ వడ్డిస్తూకూర్చునేది?" అంటూ.

రాజూ, అతని గదిలో ఉండే మరొక అతను కుమార్—ఇద్దరు ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం స్టూడెంట్లు. ఒక ఏడాదిగా ఈ గదిలో కలిసివుంటున్నారు.

* * *

ఆవేళ అయిదున్నరికేవచ్చాడు రాజు షాపుకి. వచ్చినవెంటనే ముందురోజు లలిత చూసి ముచ్చటపడిన చీర సేలయిందా ఇంకాఉన్నదా అని వెతికిచూశాడు. రెండోఅరలో నాలుగు చీరలకింద భద్రంగావుంది. ఆ నేవీబ్లూ కలర్ చీర అమ్మయ్య అనుకుని మరోచోట సులభంగా అందకుండా, ఎవరికీ చూడగానే కనిపించకుండా చోటులో దాచాడు ఆచీరనితీసి.

ఇంకా కస్టమర్స్ ఎవరూ రావటంలేదు తన కౌంటర్ దగ్గరికి. మెల్లిగా సేట్ దగ్గరికివెళ్ళి నిలుచున్నాడు.

"ఏం రాజూ ఏంకావాలి?"

నెల చివరివారంఅది. ఆసమయంలో మామూలుగా వర్కర్లు అవసరంఉన్నవారు అడ్వాన్సులు అడగటం, సేట్‌కి ఇష్టంఅయితే ఇవ్వటంజరుగుతుంది. కానీ రాజు ఇదివరకెప్పుడూ అలా అడగలేదు. అందుకనే ఆశ్చర్యంగావుంది సేట్‌కి.

"ఈవారంలో, వచ్చేనెలలో ఓవర్‌టయిం వర్క్ ఏదయినా ఉంటే చెప్పండి సేట్‌జీ. చేస్తాను."

వారానికి ఒకసారీ, రెండుసార్లుఅర్ధరాత్రులు బొంబాయి నుంచి లారీల్లో బట్టల బేళ్ళు, పాకేజీలు వస్తుంటాయి. అవన్నీ అప్పటికప్పుడే విప్పి, అలమారాల్లో సర్ది పెడతారు. ఆపనికి ఓవర్‌టయిం కింద మామూలుకన్నా ఎక్కువ డబ్బు అందుతుంది. రాజు ఈ పని చేస్తానని ఎప్పుడూ అడగలేదు, తన చదువు చెడుతుందన్న భయంతో. ప్రతిరోజు రాత్రి పదినుండి పన్నెండు గంటలదాకానే, అతనికి ఏకాగ్రతగా కూర్చుని చదువుకునేవీలు.

"నువ్వాపని చెయ్యగలవా?" అనుమానంగా అడిగాడు సేట్. రాజు, ఇంజనీరింగ్ విద్యార్థి అని అతనికి తెలుసు.

"చేస్తాను. అవసరంఉంది" అని తలవంచుకుని చెప్పాడు రాజు.

ఆవేళ మధ్యాహ్నం క్లాస్‌లు లేనప్పుడు, లలిత, తను కబ్బన్ పార్క్‌లో కలుసుకున్నారు పబ్లిక్ లైబ్రరీ వెనుక లాన్స్‌లో చల్లని నీడలో కూర్చున్నప్పుడు. తమ ఇద్దరి మధ్య జరిగిన మాటలు గుర్తొచ్చాయి.

గడ్డిలో తను పరిచిపెట్టిన కర్చీఫ్‌పయిన, తనకి భుజాలురాస్తూ కూర్చుని ఉంది లలిత. తన బాగ్‌లోంచి తీసిన వేరుశెనక్కాయలు ఒక్కొక్కటితీసి ఒలిచి అందిస్తోంది రాజుకి.

ఒద్దనుకుంటూనే అడిగాడు రాజు. "నిన్న షాపులో ఆ నేవీ బ్లూ చీర నీకు బాగా నచ్చిందకదూ?"

"....ఊ.... నాన్నగార్ని అడిగాను కొనిపెట్టమని....

"ఏమన్నారు?...."

"మామూలే.... అంత ఖరీదు.... ఇప్పుడు కుదరదు అన్నారు"

చటుక్కున గుర్తొచ్చింది రాజుకి. ఆవేళకి సరిగ్గా మూడు నెలల తర్వాత లలిత పుట్టినరోజొస్తుంది. అయిదేళ్ళుగా ఆమెతో స్నేహం చేస్తున్నా తనింతదాకా, ఏ బాల్‌పెన్నో, రోజా పువ్వోతప్ప ఆమెకే ఖరీదయిన బహుమతీ ఇవ్వలేదు. పోనీ ఈసారి లలిత అంతగా మనసుపడిన ఆ చీర కొనిస్తే తనకి? ఎంత సంతోషిస్తుందో! ఎలాగయినా ఆ ముఖంలో ఆ సంతోషాన్నీ, చీర కట్టుకున్నప్పుడు కనిపించే అందాలనీ చూడాలి తను.... ఇంకేమీ ఆలోచించలేదు రాజు.



"నేను కొనిపెడతాను లల్లీ నీకా చీర.... నీ బర్త్‌డేకి బహుమతి అదే...."

"నిజం...."

"ఏం ఆ మాత్రం చేతకానివాడినా...."

"ఛ! అదికాదు రాజూ! నువ్వున్న పరిస్థితిలో ఇలాంటి పిచ్చికోరికలు నీలోకలిగించి, నీకు బరువుచేయటం నాకిష్టంలేదు....ఇంకెంత రెండేళ్ళు....నీ కోర్స్ అయిపోతే, మంచి ఉద్యోగం వస్తే....అప్పుడింక నువ్వేం కొన్నా నాకే కదూ? ఏమిటంత సీరియస్‌గా అయిపోయావు?"

ఆలోచిస్తున్నాడు రాజు, ఎలా డబ్బు సంపాదించటం అని! లలిత ఎన్ని మాటలు చెప్పినా అతను తన నిర్ణయాన్ని మార్చుకోదలచుకోలేదు.

ఆ సంభాషణ ఫలితంగానే ఈ సాయంత్రం అతను సేట్‌జీని ఓవర్‌టైం చేస్తానని అడిగాడు. దానివల్ల తన చదువుకీ, నిద్రకీ అవసరమయిన టయిం ఎంత తగ్గిపోతుందో తెలిసికూడా. 'ఎంత ఒక రెండు నెలలు, మహా అయితే మూడు నెలలు కష్టపడితే చీర ఖరీదు సంపాదిస్తాను. తరువాత ఎందుకు చేస్తాను ఓవర్‌టైం?' అనుకున్నాడు.

* * *

రాజుకిప్పుడుసంతోషంగాసంతృప్తిగాఉంది. రెండు నెలల ఓవర్‌టైం జీతం చీరకి సరిపడ అయింది. తన దగ్గిరుంటే ఖర్చు అవుతుందని ఆ డబ్బు సేట్‌దగ్గిరే ఉంచాడు. ఆ వేళ మొదటి తేదీ. తన జీతంతో బాటు, ఆ డబ్బు తీసుకుని వెంటనే చీరకొని పట్టుకు వెళదామని అనుకున్నాడు. అందుకనే బస్ దిగి హుషారుగా నడుస్తున్నాడు దిగేటప్పుడు చెప్పు తెగింది. అయినా అదేమీ పటనన్లే వుంది రాజుకి. కుట్టించుకుందామని కూడా అనిపించలేదు అతనికి. కలల్లో తేలిపోతున్న వాడిలా, నడుస్తున్నాడు. సాగర్‌లో కొత్తది రాజకుమార్ సినిమా వచ్చింది. పోస్టర్ వైపు పరీక్షగా చూస్తూ, లలితని తీసుకెళ్ళాలి ఈసినిమాకి తన బర్త్‌డే రోజు అనుకున్నాడు.

ఆవేళ మామూలుకన్నా త్వరగా షాపు చేరుకున్నాడు. బస్ దిగి ఇంతదూరం నడిచిన శ్రమ తెలియలేదు.

తను ఇలా డబ్బుని సేట్‌దగ్గరే దాచటం మంచిదయింది అనుకున్నాడు రాజు. కొంచం చేతిలో డబ్బు కనిపించిందంటే అప్పు అడుగుతాడు రూమ్‌మేటు కుమార్. అతనికి ఇంటి నుండి నెలనెలా ఠంచన్‌గావచ్చే డబ్బు ఏమూలకీ సరిపోదు. దొరికిన వాళ్ళదగ్గర అంతా అప్పుచేస్తాడు. మొన్నటికి మొన్న స్కాలర్‌షిప్ డబ్బు వచ్చినప్పుడెంతగా పీడించాడని వంద రూపాయలు అప్పివ్వమని. "షాప్‌లో ఓవర్‌టైంకూడా చేసేస్తున్నావు.... ఎప్పుడూ డబ్బులేదని ఏడుపుముఖమేస్తావు.... నిన్ను నమ్మకూడదురా" అన్నాడు. ఓవర్ టయిం డబ్బు తను తీసుకోవటంలేదని ఎంతగా చెప్పినా నమ్మితేనా!

ఇక అప్పుడప్పుడు పీక్కుతినేందుకు రాజు నాన్న చలపతయ్య అప్పుడప్పుడు వస్తూనే ఉంటాడు. నిన్నటికి నిన్న ఉదయం ఊర్నుంచీ దిగి "రెండువందలు కావాలి, విత్తనాలు కొందామంటే డబ్బులేదు" అని పట్టుపట్టి కూర్చున్నాడు. తనెక్కడినుంచీ తెచ్చివ్వగలడు అంత డబ్బు నాదగ్గర ఏమీలేదు, అని ఛార్జీలకి అయిదు రూపాయలిచ్చి పంపేశాడీ రోజు తండ్రిని. ఆయనెప్పుడూ అంతే, ఏదో ఒక అవసరం అని వచ్చికూర్చుంటాడు తనులేదని చెప్పినా నమ్మకుండా, తనుబయటికివెళ్ళినప్పుడు తన పెట్టె అంతా కెలికి చూస్తాడు. తనకి తనవారు అంటూ మిగిలింది ఆయనొక్కడే. అందుకనే ఎంత కోపంవచ్చినా, ఆయన్ని నాలుగుదులిపి దూరం చేసుకోవటం తనకిష్టం ఉండదు.

ఎడారిలో ప్రయాణిస్తున్నవాడికి ఒయాసిస్సులా దొరికింది లలిత స్నేహం. తనకోసం ప్రాణం ఇమ్మన్నా ఇస్తుంది. నాలుగు రోజులు ముఖం కనిపించకపోతే, తల్లడిల్లిపోతుంది. చిన్నపిల్లలాగా తనతో పోట్లాట పెట్టుకుని అలిగి, తనతో బ్రతిమాలించుకుని ఆనందిస్తుంది. పిచ్చిపిల్ల....ఆమె దురదృష్టం ఏమో తనలాంటివాడు దొరికాడు....ఆమె ఎదురుగా ఉన్న కొంచెంసేపే తను సంతోషంగా ఉండేది: ఎప్పుడూ లలిత సాన్నిధ్యంలోనే ఉండిపోగల రోజులకోసం కలలుకంటూ ఉంటాడు రాజు ప్రతిరోజూ. "ఇన్నాళ్ళకి ఎలాగో ఆమె కోరిక ఒకటి తీర్చగలుగుతున్నాను" అనుకుంటూ హుషారుగా షాప్‌లో అడుగుపెట్టాడు.



## బహుమానం

బంగారం, సింగారం పేకాటలో డబ్బు పోగొట్టుకుని బాగా మందుకొట్టేశారు టాంక్ బండ్ మీదకొచ్చారు

'నీళ్ళలో పడ్డవాళ్ళని రక్షించినవాళ్ళకి రు. 500 బహుమానం' బోర్డుకనిపించింది.

వెంటనే బంగారం నీళ్ళలో దూకేశాడు సింగారం బంగారాన్ని రక్షించాలి

'రక్షించు........రక్షించు' కేకలువేస్తున్నాడు బంగారం


సింగారం ఎంతకీ నీటిలో దూకడంలేదు.

కారణం మరోబోర్డు అతనికంట బడటమే.

'శవాలను వెలికితీసినవారికి వెయ్యి రూపాయలు బహుమానం అని వుందాబోర్డు

-శరత్ కుమార్ (హైద్రాబాద్)

ఆనందం —రామకృష్ణ





## రామాయణం

"బాబూ! రామాయణం వారివీధి ఎక్కడ?" అడి7 రంగస్వామి. రోడ్డుమీద ఆడుకుంటున్న పిల్లల్ని

"మీరు తిన్నగావెళ్ళి ఎడమవైపుకు తిరిగి, కొంతదూరంపోయాక కుడివైపుకు తిరిగి, మళ్ళీ ఎడమవైపుకి మళ్ళండి....అదే రామాయణం వీధి" అన్నాడు గోపీ

ఆ ప్రకారమే వెళ్ళాడు రంగస్వామి మళ్ళీ అక్కడికే వచ్చాడు.

"ఇదేమిటి? మళ్ళీ ఇక్కడికే వచ్చాను" ఆశ్చర్యంగా అడిగాడు రంగస్వామి.

"ఇదే రామాయణం వీధి" చటుక్కున అన్నాడు గోపీ

—కె చంద్రుడు (మహబూబ్‌నగర్)

తన కౌంటర్‌లో బట్టలు సరుకుంటూ ఉండగా సేఠ్ పిలిచాడు మామూలుగా ఇంటికి వెళ్ళేటప్పుడు అందరికీ డబ్బిస్తాడు ఆయన. మరి ముందుగా ఎందుకు పిలిచినట్లు అనుకుంటూ వెళ్ళాడు రాజు.

"పొద్దున్న, మీ ఫ్రెండ్ కుమార్ వెంట మీ నాయన వచ్చాడు రాజూ ఇక్కడికి. ఆయినకి పాపం అర్జెంటుగా డబ్బు కావాలట. నువ్వు ఎక్కడికి పోయావో తెలీక, నేరుగా నా దగ్గరికి తీసుకొచ్చాడు ఆకు రాడు. నీ జీతం లోంచి రెండు వందలు ఇచ్చి పంపించాను. సాయంత్రం నీముందరే ఇస్తానంటే, పాపం రాత్రికి ఊరు పోవాలని తొందరలో ఉన్నాడు. చాలా బ్రతిమాలుకుంటే ఇచ్చాను. ఇదిగో మిగిలిన బాలన్సు నీది" అంటూ సేట్ వంద రూపాయల నోటు చేతికి అందించాడు.

రాజుకి ఒక్కసారి కళ్ళకి చీకట్లు కమ్మినట్లయింది. కాళ్ళు చేతులూ సత్తువ కోల్పోయినట్లయి అలాగే కూలబడిపోతానేమో అనుకున్నాడు ఎలాగో కూడదీసుకుని నోటు తీసుకున్నాడు. తన తండ్రిసంగతి కుమార్‌కి తెలుసు. అయినా ఎందుకిలా వెంటవచ్చి డబ్బు ఇప్పించి తనకన్యాయం చేశాడు....తనమీద కసితోనా? ....ఏమో అతనికి తనేం అపకారం చేశాడని- రాజుకేమీ అర్థం కావటం లేదు. అతనికి ఒక వయిపు కోపంగా, ఉక్రోషంగా వుంది—మరో వయిపు నిరుత్సాహంగా ఉంది.

"ఇంకెప్పుడూ ఇలా మా నాన్నకివ్వకండి డబ్బు" అని సేట్‌కి చెప్పాలని ఉన్నా, అప్పటికే తన కౌంటర్ దగ్గర చేరిన ఇద్దరు కస్టమర్స్‌ని చూసి తన మాటలని వాయిదా వేసి అటు తిరగక తప్పలేదు రాజుకి.

ప్రతీ రోజువచ్చిన వెంటనే తను దాచి ఉంచిన నేవీబ్లూ చీర ఉన్నదా లేదా అని తనిఖీ చేసుకోవటం అలవాటు అయింది. ఇవాళేమో అటువయిపు చూపుతిప్పేందుకే భయంగా వుంది.

వచ్చిన అమ్మాయిలు గుట్టలు గుట్టలుగా చీరలు పడేయించి చూస్తున్నారు. వాళ్ళకేదీ నచ్చటం లేదు. నీరసం వచ్చేస్తోంది రాజుకి. పోనీ ఇదయినా నచ్చుతుందేమో! అనుకుని కళ్ళు మూసుకుని నేవీబ్లూ, తెల నక్షత్రాల చీర తీసి కౌంటర్ మీదికి విసురుగా వేసాడు.

చీరలు చూస్తూ, పెదవి విరుస్తూ దిక్కులు చూస్తున్న అమ్మాయిలిద్దరూ, సమ్మోహనాస్త్రం వేయబడినవారిలా చెరొక పక్కా పట్టి చూస్తున్నారు చీరని. బావుందికదూ అన్నట్లు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"పాక్ చెయ్యమన్నారా" అన్నాడు రాజు నిర్లిప్తంగా.

"ఇలాంటిది ఇదొక్కటే వుందా? మరొకటి ఉంటే చూడండి"

"సారీ మేడమ్....ఇలాంటిది ఇదొక్కటే మిగిలిపోయింది" అంటూంటే, కళ్ళలో నీళ్ళు తిరిగినట్లయి, అది కాస్తా వాళ్ళెక్కడ చూస్తారో అని తలవంచుకుని చీర మడుస్తూ ఉండిపోయాడు రాజు. ✱


STYLE OF TOMORROW
PHONE: 72102
SUITS SPECIALIST
Khan S.D
FAMOUS TAILOR
✱ LONDON DIPLOMA
GOPALA REDDY ROAD ✱ VIJAYAWADA-2

జయశ్రీలో జయం తధ్యం

జయశ్రీ బి. ఇడి., కాలేజి

అన్నామలై యూనివర్సిటి కరస్పాండెన్స్ కోర్సు కోచింగ్ & గైడెన్సు ఇన్‌స్టిట్యూట్

&

జయశ్రీ ట్యుటోరియల్ కాలేజి (స్థా: 1969)

15/6391 కమలానగర్—అనంతపురం-515001

ప్రభుత్వ యాజమాన్యము క్రింద నిర్వహింపబడు బి.ఇడి. కాలేజిలలో సీట్లు దొరకనివారికిని, ప్రవేట్ బి.ఇడి., కాలేజిలలో సీట్లకు వేలకొలది రూపాయలు దొడ్డిదారిన డొనేషన్లు లేదా క్యాపిటేషన్ ఫీజులు ఇచ్చుకోలేని వారికి, అతి స్వల్పమైన ఖర్చుతో "ప్రవేట్ స్టడీ" ద్వారా ఒకే విద్యా సంవత్సరములో బి.ఇడి., డిగ్రీ సంపాదించుటకు ఇది సువర్ణావకాశము. అడ్మిషన్సుముగింపు 27-6-81.

1. అర్హులు: జూనియర్ లెక్చరర్లు, టీచర్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు
2. కోచింగ్: పోస్టల్/ఓరల్
3. శిక్షణ ఇవ్వబడు తరగతులు: బి.ఇడి., ఎం ఇడి., ఎం.ఏ., బి.ఏ., బి.కాం: (ఎంట్రన్స్ మరియు డిగ్రీ ఎగ్జామ్సు) ఇంటర్ మరియు యస్.యస్.సి.

గమనిక: వివరములకుగాను ప్రాస్పెక్టస్‌కు రు 3/-లు ఎం.ఓ. పంపండి

యస్. విశాలాక్షి జయరామరెడ్డి
కరస్పాండెంట్